296) కన్నడగౌళ

ప॥ మఱపైన నొకకొంత మాటు గాదా । తెఱవ నూరక యేల తెలిపేరు సతులూ ॥

చ॥ తరుణికిని విరహ సంతాపంబు దావాగ్ని । ధరియించ చెమటైన దండ గాదా ।
మరుని కార్ముక బాణమహిమ గడు నెఱిగించె- । దుర దురస చేతులనె తుడిచేరు సతులు ॥

చ॥ పొలితి కిపుడొకయింత పొద్దువోకలుసేయ । తలపోతయైన దరిదాపు గాదా ।
వెలలేని సోయగపు విభుని చల్లనిరూపు । పెలచ మాటలనే మరపించేరు సతులు ॥

చ॥ అలివేణిమేని విరహాగ్ని లొయ్యన పూడ । నలరు నిట్టూర్పులైన యాస గాదా ।
వలపెరిగి వేంకటేశ్వరుడు గరుణించెనిదె । కలువపూవుల బంతి గట్టేరు సతులు ॥